# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 24-10-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1. ఆంధ్ర ప్రదేశ్ ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అత్యంత అనుకూల రాష్ట్రమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.**

**2. స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు అమలులో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించాలని తెలంగాణ మంత్రి వర్గం నిర్ణయించింది.**

**3. ఆంధ్రప్రదేశ్ లోని మన్యం ప్రాంతాలలో ఏనుగుల కదలికలపై నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని ఉపముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు.**

**4. బంగ్లాదేశ్ లో చిక్కుకుపోయిన ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులను స్వస్థలాలకు తీసుకువస్తామని మంత్రి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.**

**5. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఈ రోజు మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.**

==========================

ఆంధ్ర ప్రదేశ్ కు పెట్టుబడులు సాధించే కృషిలో భాగంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ –యూఏఈలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న అబుదాబి సందర్శించారు. ఇంధన, సాంకేతిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులతో ఆయన సమావేశమయ్యారు. అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు. దక్షిణాసియాకు చేరువగా సుదీర్ఘ తీర ప్రాంతం కలిగిన ఆంధ్ర ప్రదేశ్ ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అత్యంత అనుకూల రాష్ట్రమని, ఈ రంగంలో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని వారికి చంద్రబాబు నాయుడు వివరించారు. అనంతరం అబుదాబి ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ అహ్మద్ జాసిమ్, జి 42 ప్రధాన కార్యనిర్వహణాధికారి మన్సూర్ అల్ మన్సూరితోనూ చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు.రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు వచ్చే జనవరి నుండి అందుబాటులోకి వస్తాయని, సాంకేతిక రంగంలో కొత్త అవకాశాలకు అమరావతి కేంద్రంగా మారుతోందని ఈ సందర్భంగా వారికి చంద్రబాబు నాయుడు వివరించారు.

--------------------------

ఆంధ్రప్రదేశ్ లోని మన్యం ప్రాంతాలలో ఏనుగుల కదలికలపై నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని ఉ

పముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన రాష్ట్ర వన్య ప్రాణి బోర్డు స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన నిన్న పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు తీసుకోవాల్సిన అటవీ అనుమతులు, ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఏనుగుల దాడులను తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈసందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పార్వతీపురం మన్యం జిల్లా సరిహద్దు ప్రాంతానికి ఒడిశా వైపు నుంచి వస్తున్న ఏనుగుల సమస్యను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో కనిపించే తిరుమల లిమినియేసి బ్లూ టైగర్ సీతాకోక చిలుకను... రాష్ట్ర సీతాకోక చిలుకగా గుర్తించాలని జాతీయ వన్య ప్రాణి బోర్డుకు ప్రతిపాదన పంపనున్నామని తెలిపారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ లోని మన్యం ప్రాంతాలలో ఏనుగుల కదలికలపై నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని ఉపముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన రాష్ట్ర వన్య ప్రాణి బోర్డు స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన నిన్న పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు తీసుకోవాల్సిన అటవీ అనుమతులు, ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఏనుగుల దాడులను తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈసందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పార్వతీపురం మన్యం జిల్లా సరిహద్దు ప్రాంతానికి ఒడిశా వైపు నుంచి వస్తున్న ఏనుగుల సమస్యను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో కనిపించే తిరుమల లిమినియేసి బ్లూ టైగర్ సీతాకోక చిలుకను... రాష్ట్ర సీతాకోక చిలుకగా గుర్తించాలని జాతీయ వన్య ప్రాణి బోర్డుకు ప్రతిపాదన పంపనున్నామని తెలిపారు.

---------------------------

తెలంగాణా ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాదులో నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను సమాచార, ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు ప్రస్తుతం అమలులో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించాలని సమావేశం నిర్ణయించిందని తెలిపారు. శ్రీశైలం ఎడంగట్టు కాలువ – ఎస్సెల్బీసీ సొరంగం పనులను పునరుద్ధరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అంశం వచ్చే నెల 3న హైకోర్టులో విచారణకు రానుండున్న ఆ రోజున వెలువడే ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించామని మంత్రి వివరించారు.

---------------------------

బంగ్లాదేశ్లో చిక్కుకుపోయిన ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులను త్వరలోనే స్వస్థలాలకు తీసుకువస్తామని ప్రవాసాంధ్రుల సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. చేపల వేటకు వెళ్ళి బంగ్లాదేశ్ కోస్ట్ గార్డులు అదుపులోకి తీసుకున్న విజయనగరం జిల్లా మత్స్యకారుల విషయంపై విదేశీ వ్యవహారాల శాఖ అధికారులతో సంభాషించామని మంత్రి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ తెలుగు ప్రవాస సంఘం ఏపీయన్ఆర్టి ద్వారా బంగ్లాదేశ్ లోని భారత రాయబార కార్యాలయంతో ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రారంభించామని తెలిపారు. ఆ దేశంలోని భారత హైకమీషనర్ ప్రణయ్ వర్మతో ఫోన్ లో మాట్లాడామని మత్స్యకారులు మోంగ్లా పోలీస్ స్టేషన్ లో ఉన్నట్లు భారత హై కమీషన్ గుర్తించిందని చెప్పారు. మత్స్యకారుల కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు.

-------------------------

కర్నూలు జిల్లాలో ఈ తెల్లవారుజామున  అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కర్నూలు శివారులోని చిన్నటేకూరు వద్ద ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ వేకువజామున అగ్నిప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో బస్సులో మంటలు చెలరేగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారని కర్నూలు జిల్లా  ఎస్పీ  విక్రాంత్ పాటిల్ తెలిపారు. బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుందని ప్రమాద సమయంలో 40 మంది బస్సులో ఉన్నారని చెప్పారు  కొంతమంది ప్రయాణికులు అత్యవసర ద్వారాన్ని పగలగొట్టి స్వల్ప గాయాలతో బయటపడ్డారని క్షతగాత్రులను కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ ప్రమాద ఘటనపై మృతుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని చెప్పారు. బస్సు ప్రమాదఘటన పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయిడు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.

-------------------------

ఆంధ్రప్రదేశ్ లో మైనారిటీల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉర్దూ మాధ్యమంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ ను నంద్యాలలో నిన్న ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా మైనారిటీ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ, ఉర్దూలో పదవ తరగతి చదివే విద్యార్థుల సౌలభ్యం కోసం నిపుణులతో స్టడీ మెటీరియల్ రూపొందించామన్నారు. మైనారిటీలకు ఉన్నత విద్యతో పాటు, యుపిఎస్ సి, ఏపీపీఎస్సీ వంటి పోటీ పరీక్షలకు  శిక్షణ ఇచ్చేందుకు  ప్రభుత్వం  ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తోందని అన్నారు.

-------------------------

ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం  ఉన్నందున పెట్టుబడులు భారీ స్థాయిలో వస్తున్నాయని 20 సూత్రాల కార్యక్రమం అమలు కమిటీ ఛైర్మెన్ లంకా దినకర్ పేర్కొన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో  పాత్రికేయుల సమావేశంలో ఆయన నిన్న మాట్లాడుతూ, ఒక్క గూగుల్ డాటా సెంటర్ ద్వారా 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి సాధించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతని ఇస్తుందని లంకా దినకర్ తెలియజేస్తూ,

వాయిస్ 34 సెకన్లు

-------------------------

ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లాలో ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం–ఏబీపీ కింద  పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాలను ఆదర్శ బ్లాకులుగా తీర్చదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని జాతీయ జల మిషన్ సంచాలకులు, కేంద్ర ప్రభారీ అధికారి ఎన్ అశోక్‌బాబు అన్నారు. ఏబీపీ కింద అమలు చేస్తున్న కార్యక్రమాల పురోగతి తెలుసుకునేందుకు జిల్లాలోని పెనుగంచిప్రోలు, ముండ్లపాడు గ్రామాల్లో  ఆయన  నిన్న  పర్యటించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ,

వాయిస్ 25 సెకన్లు

-------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే “మన్ కీ బాత్” మనసులోని మాట కార్యక్రమం 127వ సంచిక ఈనెల 26వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది.“మన్ కీ బాత్” కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు ఈ రోజు సాయంకాలం వరకు పంపవచ్చు.

--------------------------

తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఈ రోజు మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. తర్వాత అది 24 గంటల్లో పశ్చిమ వాయవ్య దిశగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో మరో 5 రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి తెలియజేస్తూ,

వాయిస్ 28 సెకన్లు

అల్ప పీడన ప్రభావంతో తెలంగాణలో మరో మూడు రోజులు పాటు ఒక మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది

=====================